సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 23, జనవరి 2025 పేజీలు - 8

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం

# గ్రామ సభలలో చదువుతున్న జాబితాలు ఖరారైన జాబితాలు కాదు

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఏ ఒక్క రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామసభలలో కేవలం ఆయా పథకాల కింద వచ్చిన దరఖాస్తుల పేర్లను మాత్రమే చదవడం జరుగుతున్నదని, అవి ఏ పథకం కింద ఖరారైన జాబితాలు కాదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా బుధవారం ఆమె చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు హాజరై వార్డు సభ ప్రక్రియను పరిశీలించారు. ఆయా పథకాల కింద తుది జాబితాలు, ఖరారైన జాబితాలను గ్రామసభలు, వార్డు సభలలో అధికారులు చదువుతున్నారని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారని, వీటిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు తదితర పథకాల కోసం గతంలో మీ-సేవ ,ప్రజా పాలన, కుల గణన సందర్భంగా, అలాగే ప్రస్తుతం గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుని పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి మాత్రమే ఆయా పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా దరఖాస్తు సమర్పించలేక పోతే, లేదా గ్రామ సభల్లో చదివే జాబితాలలో పేర్లు లేని వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చుని, గ్రామసభలలోదరఖాస్తు చేయలేకపోయిన వారు ప్రజా పాలన సేవ కేంద్రాలలో

మిగతా 3లో

# మహా అద్భుత మహిమాన్విత ఆలయం యాదాద్రి

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయం మహా అద్భుత మైన మహిమాన్వితమైన ఆలయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం తెల్లవారు జామున యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా ఆమె గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. మొదటగా వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పడమర వైపు నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. ఆమె వెంట ఆలేరు మాజీ

మిగతా 3లో

# సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

## పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ప్రజలను కోరారు. బుధవారం జిల్లాలోని చివ్వెంల మండలంలో వట్టిఖమ్మం పహాడం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబరోసా, ఇందిరమ్మ ఆత్మీయబరోసా, నూతన రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల వద్ద స్పెషల్ దరఖాస్తులు అందజేస్తున్నారని దానిలో ఓపికగా వివరాలు పూర్తిచేసి మాకు అందజేయాలని తెలిపారు. ఇప్పుడు గ్రామసభలో చదివిన పేర్లు గతంలో దరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లని, ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు దీనిలో పేరురాని వాళ్ళు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని కావున ప్రజలు అధైర్యపడకుండా దరఖాస్తులు అందజేయాలని కోరారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్నా వెంటనే అధికారులకు తెలిపి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. గతంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు 269, ఇందిరమ్మ అత్మీయ బరోసాకు 17 మంది, కొత్త రేషన్ కార్డు కొరకు 212 మంది, రైతుబరోసాకు 26 మంది లబ్ధిదారులు దరఖాస్తున్న చేసుకున్నారని, ఈ రోజు జరిగిన గ్రామసభలో మరల ఇందిరమ్మ ఇండ్లకు 28 మంది కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని ఇందిరమ్మ ఆత్మీయ బరోసాకు 53 మంది, కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని నూతన రేషన్ కార్డుల కొరకు 12 మంది దరఖాస్తులు చేసుకున్నారని రైతు బరోసాకు ఇద్దరు రైతులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఇక్కడకు రాలేకపోయిన వారు ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలనుకునేవారు మండలాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా వాటి దరఖాస్తులు అందజేయవచ్చుని తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణయ్య, గ్రామ ప్రత్యేక అధికారి సంతోష్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీను అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నకిరేకల్ మండలం, ఓగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రతినెల చికిత్సలు నిర్వహించే ఏఎన్‌సి రిజిస్టర్ సైతం పరిశీలించారు. పిహెచ్‌సిలో ప్రసవాలు లేక పోవడంపై ఆమె మాట్లాడుతూ జీరో డెలివరీలు ఎందుకు ఉన్నాయని అడిగారు. ఇక్కడ డెలివరీలు నిర్వహిస్తున్నారా ? సి సెక్షన్ చేస్తున్నారా ? డాక్టర్లందరూ విధులకు హాజరవుతున్నారా అని వైద్య అధికారిని ప్రశ్నించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి పేద ప్రజలే ఎక్కువగా వస్తారని, వారికి సరైన వైద్య సేవలనందించి వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ డాక్టర్ల పైనే ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం డాక్టర్లు, సిబ్బందితోపాటు, లక్షల రూపాయలు వెచ్చించి సౌకర్యాలను సైతం కల్పిస్తున్నదని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినట్లయితే మాత, శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలను తగ్గించవచ్చుని, జిల్లా స్థాయి ఆస్పత్రులపై భారాన్ని తగ్గించవచ్చుని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఏలాంటి సమస్య లేకున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను కావాలని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి డాక్టర్ల లైసెన్సు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప సమస్య ఉన్న కేసుల విషయంలోనే పై ఆసుపత్రులకు రెఫర్ చేయాలని చెప్పారు.

# కాంగ్రెస్ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయాలి : కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం తన పై... మున్సిపల్ కార్యాలయంలో.. దాడిచేసిన కాంగ్రెస్, నాయకులు, గుండాల పై వారికి సహకరించిన.. పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలనీ కోరుతూ నల్లగొండలోని కార్యాలయంలో ఎస్పీని కలిసి, ఫిర్యాదును అందచేసిన, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్‌లు... రామచంద్రునాయక్, పల్లె రవికుమార్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, రాజీవ్ సాగర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

## మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేష్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సీఎం సహాయనిధి పేదలకు ఆపదకాలంలో వరంలా ఉపయోగపడుతుందని నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేష్ అన్నారు. మేటిచంధాపురం గ్రామానికి చెందిన వారు గతంలో ముఖ్యమంత్రి సహాయనిది కోసం దరఖాస్తు చేసుకోగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చొరవతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులు లపంగి మహేందర్‌కు 36000, ఊరిపక్క శంకర్‌కి 26000 రూపాయల విలువ గల చెక్కులను ఎంపీటీసీ అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వున్న కార్యకర్తలకు మాజీ ఎంఎల్ఏ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అండగా వుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లపంగి బిక్సమ్, ఏరుకొండ లింగస్వామి, అయితగోని యాదగిరి, దొడ్డి శ్రీను, మహమ్మద్ హుస్సేన్, మౌలాలి, ఏర్పుల యాదయ్య, నరసింహ, లపంగి సాయికుమార్, పగిళ్ల శ్రీను, ఊరిపక్క నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా బంద్రు నర్సింహులు వర్ధంతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనశక్తి పార్టీ సీనియర్ నాయకుడు ప్రజా విమోచన సంపాదకుడు కామ్రేడ్ బంద్రు నర్సింహులు 3వ వర్ధంతిని మర్రిగూడ మండల కేంద్రంలో అమర వీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయి రాం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల ఆశయ సాధన సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, రజక సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగయ్య, రెడ్డిమల్ల రాములు, మాద సత్తయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

## శ్రీపాల్ రెడ్డి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ టీచర్ ఎలక్షన్‌లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ పిఆర్‌టియు అభ్యర్థి పింగిలి. శ్రీపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వారు యంజాల్, ఇంజాపూర్‌లలో రాత్రి ప్రచారంలొ భాగంగా 24 సంవత్సరాలు, 15 సంవత్సరాలు ఎస్‌జిటి కంప్లీట్ చేసిన వారికీ గేజిట్ హెూదా కల్పిస్తానన్నారు. 5 డిఏలు మెరుగైన పిఆర్‌సి ఇప్పిస్తానని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయులు మాస బాలరాజు, వెంకట్ రెడ్డీ, రఘువర్ధన్ రెడ్డీ, నక్క వెంకట్, జాన్‌రెడ్డి, వాసు, యుగంధర్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ తదిరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద ఆధ్వర్యంలో దామెర భీమనపల్లి పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు రూపుమాపాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత చదువుల వరకు ఉచితంగా విద్యను అందిస్తున్నదని దానిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసుకుంటే జరిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏఎన్ఎం సరిత, అంగన్వాడీ టీచర్ మరియమ్మ, పాఠశాల ఉపాధ్యాయుల స్టాప్ పాల్గొనడం జరిగింది.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక క్యాలెండరును బుధవారం భవిత జూనియర్, డిగ్రీ కళాశాలలో సూర్య రిపోర్టర్ బోయినీ చంద్రమౌళి నేరడు గోమ్ము సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్‌తో కలిసి సూర్య దినపత్రిక క్యాలెండర్ ను కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ డైరెక్టర్స్ పల్స మల్లేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందని, సమాజాన్ని చైతన్యపరిచే కథనాలను ఎన్నో ప్రచురిస్తూ, సూర్య దినపత్రిక పత్రికా రంగంలో ప్రముఖ భూమిక పోషిస్తుంది ఆయన అన్నారు. కార్యక్రమంలో సింగం నగేష్, పల్స దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** మండల కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ పార్టీ నూతన సంవత్సర



క్యాలెండర్ పార్టీ జిల్లా కమిటి కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ బి.రాంచందర్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కమిటి కార్యదర్శి కామ్రేడ్ యం సైదయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ పేరుతో చేస్తున్న బూటకపు ఎన్‌కౌంటర్‌లను వెంటనే ఆపివేయాలని, ప్రశ్నించే గొంతుకులను అణిచి వేస్తూ అక్రమ చట్టాలను తీసుకొచ్చి ప్రజాఉద్యమాలను అణిచివేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు కమ్యూనిస్టు పార్టీ ఏజెండాతో పాటు ఈ రాష్ట్రంలో జనతా సర్కార్ లాంటి పరిపాలన కొనసాగిస్తాం అని చెప్పి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని తన పరిపాలన విధానాన్ని కొనసాగిస్తూ బూటకపు ఎన్‌కౌంటర్‌లను ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పేరుతో నేడు పేద ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దేశంలో సిపిఐ ఎంఎల్ రెడ్‌స్టార్ పార్టీ భూమి, భుక్తి పేద ప్రజల విముక్తి కొరకు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కొరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగా, నరేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాల్లో

# శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ ఒలంపియా సంస్థ వారు నిర్వహించే నాలెడ్జ్ అసిస్మెంట్ టెస్ట్ ఫలితాలలో నల్గొండ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 38 మంది ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వీరిలో ఐదుగురు విద్యార్థులకు నగదు బహుమతి రూ.2000, 1000లు గెలుపొందారు. 33 మంది విద్యార్థులు గోల్డ్ మెడలు ప్రశంస పత్రం సాధించారు. పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్లు, శ్రీవిద్య, నాగేంద్ర, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్ జయరాజ్, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శేషుబాబు, డీన్ శేఖర్ వర్మ, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత పశు వైద్య శిబిరం

## డాక్టర్. కేతావత్ స్వాతి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మోదుగుల మల్లేపల్లి గ్రామములో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పశువైద్య అధికారి డాక్టర్. కేతావత్ స్వాతి హాజరై పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులను పరిశీలించి చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేదెలకు, ఆవులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పశు సంపదను సంరక్షించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో దూడలకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ చిరుమర్తి రవి కిరణ్, గోపాలమిత్ర కోరపాక వెంకటేష్, నరేష్, గ్రామ రైతులు ఈడగొని నారయ్య, వెంకటయ్య, గండు శీను, గండు వెంకటయ్య, అల్వాల రమేష, అల్వాల జంగయ్య, సత్తిరెడ్డి, తోకల సైదులు, మాదారం శంకర్, తమ్మడగోని, యాదగిరి, గోవిందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం

## నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నల్గొండ వారి ఆధ్వర్యంలో నాంపల్లి సర్కిల్ పరిధిలో ద్విచక్ర వాహనాలకు గురువారము వేలంపాట నిర్వహిస్తున్నట్లు నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. వాహన పాటలో పాల్గొనే వారు 5000 రూపాయలు ఎక్సైజ్ స్టేషన్లో డిపాజిట్ చేయగలరు అని ఆయన అన్నారు. ఎక్సైజ్ కేసుల్లో సీల్ చేయబడ్డ ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారము ఉదయము వేలం పాటలో పాల్గొనేవారు 11 గంటల లోపు డిపాజిట్ చేయాలని తెలిపారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన.. జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరైయ్యారు. గ్రామ యువత ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌కు దాతలుగా సహకరించిన, గాదె సోమిరెడ్డి భీమాగాని సంతోష్‌ను, యువకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొదటి, ద్వితీయ బహుమతులు గెలుచుకున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు, మొదటి ప్రైజ్ మనీ 15వేల రూపాయలు, 10వేలు రేండవ బహుమతిని క్రీడాకారులకు అందజేశారు. ఆ తర్వాత అందరితో కలసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, శారీరిక దారుడ్యం పెంచుతాయని, సెల్ ఫోన్ యుగం నడుస్తున్న సందర్భంలో ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, పాఠశాలలో కొన్ని మౌలిక సదుపాయాలను అతి త్వరలోనే పరిష్కారం చేస్తారని తెలిపారు. కొలనుపాక గ్రామంలో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేసి ఒక మంచి మార్పును కొలనుపాకలో తీసుకువస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

## గ్రామ సభలలో చదువుతున్న జాబితాలు ఖరారైన జాబితాలు కాదు

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 9 గంటల నుండి 5 గంటలలోపు దరఖాస్తు సమర్పించవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆర్‌సిసి రెంటు ఇండ్లలో ఉండి దరఖాస్తు చేసుకున్నవారు వారికి ఎక్కడైతే స్థలం ఉంటుందో అక్కడ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, అలాంటి వాటిని బుధవారం లోపు బదలాయించాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌ను ఆదేశించారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని చెప్పారు .ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలకు పారదర్శకంగా గ్రామసభలను నిర్వహించడం జరుగుతున్నదని, అందువల్ల ప్రజలు అపోహలు నమ్మకుండా పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గడచిన పది సంవత్సరాలు నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇండ్లు లేక ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యాన్ని ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, అలాగే నిజమైన, అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ రెండు పథకాలతో పాటు, రైతుబంధు కింద రైతుకు సహాయం చేసేందుకు ,వ్యవసాయ కూలీలకు ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో చిట్యాలలో 246 ఇండ్లను చేపట్టడం జరిగిందని, అవి దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయని, వాటిని అన్ని వర్గాలతో కలిసి ఆలోచించి ఎంపిక చేసి నిజమైన, అర్హత ఉన్న లబ్ధిదారుడికి అందజేసేలా చూద్దామని చెప్పారు. సొంత జాగా ఉన్నవారికి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రాగా, మరో 700 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని, వీటితోపాటు ,మరికొన్ని మంత్రుల సహకారంతో తీసుకొచ్చి మొత్తం 5 వేల ఇండ్లను నియోజకవర్గంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇల్లు నిర్మించుకునేందుకు జాగా లేని వారికి ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన స్థలం ఉందని, అక్కడ ఇండ్లు నిర్మించుకునే విషయంలో మంత్రులతో పాటు, జిల్లా కలెక్టర్ సహకరించాలని కోరారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తదితరులు ఈ వార్డ్ సభకు హాజరయ్యారు.

### ఎమ్మెల్యే ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ అధికారులు

## కొంపల్లి ఫీడర్ ఛానల్ చెరువు పనుల పరిశీలన



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామంలో ఉన్న చెరువులోకి సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక నుండి గత కొన్ని సంవత్సరాల నుండి ఫీడర్ ఛానల్ ద్వారా కొంపల్లి చెరువులోకి నీళ్ళు రావడం లేదని మరియు గ్రామంలో ఉన్న చెరువు మొత్తం పూడ్చుకపోయిందనీ గ్రామానికి చెందిన వేదిరే బ్రదర్స్ ఇటీవల మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి విన్నవించారు.స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బుదవారం కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డితో కలిసి ఇరిగేషన్ శాఖ అధికారులు ఫీడర్ ఛానల్ పనులను, చెరువును పరిశీలించారు. కాలువలపై ఎక్కడిక్కడ కల్వర్టులను ఏర్పాటు చేయాలని మరియు చెరువు కట్టపై ఉన్న కంప చెట్లను తొలగించాలనీ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. అదేవిధంగా కాల్వను వెడల్పు చేయడానికి మరియు ఫీడర్ ఛానల్ కి సంబందించి అవసరం అయిన ఎస్టిమేట్‌లను తయారు చేశారు. అడిగిన వెంటనే స్పందించిన ఎంఎల్ఏ అధికారులను పంపించి కాలువ మీద కల్వర్టులు మరియు ఫీడర్ పనుల కోసం ఎస్టిమేట్‌లను వేసి సర్వే చేయించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈలు సంపత్ రెడ్డి, గోపి, మత్సకారుల సంఘం అధ్యక్షుడు సూర శంకరయ్య, లష్కర్ అంజయ్య,జీడిమడ్ల మల్లయ్య పాల్గొన్నారు.

## మునుగోడు జడ్పీహెచ్‌ఎస్‌లో వర్క్ షాప్



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఆధునిక సాంకేతికతను పాఠశాలలకు తీసుకురావడం అభినందనీయం అని మునుగోడు మాజీ సర్పంచ్ మీర్యాల వెంకటేశ్వర్లు అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలం ప్రేరణ పొందిన ఈ యాత్ర, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను సందర్శించాలనే లక్ష్యంతో ముందుకు రావడం హర్షణీయం అన్నారు. ఈ ప్రాజెక్టును యువ పారిశ్రామికవేత్త మధులష్ బాబు నేతృత్వంలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆసక్తి ఆవిష్కరణను రగిలించి, అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి, అనుభవాధారిత విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న ఆధునిక సాంకేతికతను ప్రదర్శింపజేసిన కలం స్ఫూర్తి యాత్ర సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ మునుగోడు హెడ్మాస్టర్ అంజయ్య ఉపాధ్యాయులు రత్నయ్య సత్తిరెడ్డి ఎస్.బాబురావు పాల్గొన్నారు.

### నెల్లికంటి పార్వతమ్మకు

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా మండల నాయకులు బుదవారం నెల్లికంటి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల సత్యం, జిల్లా నాయకులు రావుల ఐలయ్య, కుండే వెంకటేష్, మండల నాయకులు బండారు శ్రీనివాస్, బిక్షం, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అద్భుత మహిమాన్విత ఆలయం యాదాద్రి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అక్కడి నుండి గిరిప్రదక్షిణ నిర్వహిస్తూ కొండకు ఉత్తరం వైపున అటు నుంచి తూర్పు వైపు నుంచి గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జయ జయ నరసింహ నినాదాలతో స్వామివారిని స్తుతిస్తూ స్తోత్రాలతో ముందుకు సాగారు. వైకుంఠ ద్వారం వద్ద ఆగిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి తిరిగి వైకుంఠ ద్వారం వద్ద చేరుకొని స్వామివారికి పూజలు చేసి అక్కడి నుండి మెట్ల మార్గం గుండా కొండపైకి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరికి ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి లడ్డు ప్రసాదము, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ యాదాద్రి ఆలయాన్ని టెంపుల్ సిటీగా దేశంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ క్షేత్రం ఎంతో మహిమాన్వితమని అద్భుతమైన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. ఈ రోజున స్వామివారి గిరిప్రదక్షిణలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ,స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పంటల పరిశీలన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో సాగు చేస్తున్న పంటలను బుధవారం హైదరాబాద్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ఓ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్.ఓ (నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్) అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ జయరామ్, ఎన్.ఎస్.ఎస్.ఓ .విఎల్ విజయ, సూపర్ వైజర్ ఆర్ ప్రభాకర్, వ్యవసాయ శాఖ భువనగిరి ఏ.డి,ఎస్. నీలిమ, ముఖ్య ప్రణాళిక కార్యాలయం ఉపగణాంక అధికారి ఎస్ లక్ష్మణ్ పాటిమట్ల గ్రామంలో 20 సర్వే సబ్ డివిజన్‌లలో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీటి వివరాలను ఫరీదాబాద్‌కు ఎన్ఎస్ఓ కార్యాలయంకు పంపిస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట మండల ప్రణాళిక గణాంక అధికారి జి.కృష్ణ ఉన్నారు.



### నేటి నుండి మూడురోజుల పాటు జరగనున్న

# జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః మండలంలోని జాన్‌పహాడ్ ఉర్సు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 23,24,25 తేదీల్లో జరిగే జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు దర్గా నిర్వాహకులు,అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏడాదికి ఒకసారి జనవరి చివరి మాసంలో జరిగే ఉర్సు ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఉత్సవాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.30 లక్షలు కేటాయించింది. ఉర్సును ఉత్సవాలను పురస్కరించుకుని దర్గాను రంగురంగుల విద్యుత్ ధీపాలతో అలంకరించారు. ఆలయ పరిసరాల దుకాణాల సముదాయాలతో కళకళలాడుతున్నాయి.

***గుసూల్ షరీఫ్‌తో దర్గా ఉత్సవాలు ప్రారంభం***

ఉర్సులో తొలిరోజు గురువారం గుసూల్ షరీఫ్ కార్యక్రమంలో దర్గా ఉత్సవాలు ప్రారంభమమవుతాయి. ఈ సందర్భంగా సైదులుబాబా సమాధులు, దర్గా పరిసరాల్లో ఉన్న సిపాయిల సమాధుల మీద ఉన్న పాత చాదర్‌లను తొలగించి శుభ్రం చేస్తారు. అనంతరం సమాధులపై పూలు,దట్టిలతో అలంకరించి కొవ్వత్తులు వెలిగించి ప్రార్ధనలు చేస్తారు.

***ప్రత్యేక ఆకర్షణగా గంధమహోత్సవం***

ఉర్సులో ప్రధాన ఘట్టం గంధం మహోత్సవం ఈ నెల 24న శుక్రవారం ఘనంగా నిర్వహిస్తారు. గంధం కలశానికి పూజలు చేసి చందల్‌ఖాన్‌కు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ హైదరాబాద్ వక్ఫ్‌బోర్డు వారు తెచ్చిన గంధాన్ని తీసుకుని జాన్‌పహాడ్ గ్రామంలో ఊరేగింపుగా తిరుగుతూ దర్గా వద్దకు చేరుకుంటారు. పవిత్ర గంధాన్ని బాబా ,సమాధుల వద్ద పెట్టి ప్రార్ధనలు నిర్వహిస్తారు.గంధాన్ని తాకితే సంవత్సరం అంతా మంచే జరుగుతుందని భక్తుల నమ్మకం. 25న ఉదయం ప్రత్యేక దర్శనాల అనంతరం శనివారం ధీపారాధానతో ఉర్సును ముగిస్తారు.

***ప్రతి అరగంటకు ఆర్టీసీ బస్సు***

ఉర్సు వచ్చే భక్తులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ డిపోల నుండి ప్రతి అరగంటకు ఒక ఆర్టీసీ బస్సు నడిచేలా ఏర్పాటు చేసింది. మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సులను దామరచర్ల మీదుగా జాన్‌పహాడ్ దర్గాకు, సూర్యాపేట,కోదాడ డిపోలకు చెందిన బస్సులను నేరేడుచర్ల మీదుగా నడుపుతున్నట్లు ఆయా డిపో మేనేజర్లు తెలిపారు.

***అందుబాటులో వివిధశాఖల సేవలు***

దర్గాకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖలు అందుబాటులో ఉండనున్నాయి. వైద్య ఆరోగ్య, పోలీస్, ఆర్టీసీ, అగ్నిమాపక,108 సిబ్బంది ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశాయి. హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపిడివో, తహసీల్దార్ ఏర్పాట్లపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులు అన్ని సిద్ధం చేశారు. ఇక ఉర్సు ఉత్సవాలకు 550మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు కోదాడ డియస్పీ శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనరసయ్య తెలిపారు. దర్గా పరిసరాల ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. దర్గా ఎదుట, లోపల ప్రత్యేక క్యూలెన్లు ఏర్పాటు చేశారు. శూన్యపహడ్ రహదారి వెంబడి,జాన్‌పహాడ్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు.

# నూతన సిసి రోడ్డు శంకుస్థాపన



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని సిరికొండ గ్రామంలో కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన ఎంజిఎన్‌ఆర్ ఇజిఎస్ నిధుల నుండి 8 లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్ శంకు స్థాపన కార్యక్రమం లో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

### తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు.బుధవారం మండల పరిధిలోని మిర్యాల,బికుమల్ల, వెంకేపల్లి, బక్కహేమ్లా తండా, గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో , ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హులైన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు, జాబితాలలో పేర్లు రాని వారు, ఎలాంటి అపోహలను పెట్టుకో వద్దని, గ్రామ సభాలలోగాని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఏవో మురళి బాబు, ప్రత్యేక అధికారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, గుగులోతు కృష్ణానాయక్, తొణుకునూరి సైదులు గౌడ్, బద్దం ప్రశాంత్ రెడ్డి, కనకటి పల్ల వెంకన్న, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రసాభాసగా గ్రామసభలు

### దొరకుంటలో అదనపు కలెక్టర్‌ను అడ్డుకున్న మహిళలు


కోదాడ మండలం దొరకుంట గ్రామసభ వద్ద అదనపు కలెక్టర్‌ను అడ్డుకొని ప్రశ్నిస్తున్న మహిళ

కోదాడ, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అర్హులు దరఖాస్తు చేసుకు నేందుకు ప్రభు త్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహి స్తున్న గ్రామ సభల్లో భాగంగా బుధ వారం కోదా డ మండలంలోని దొరకుంట గ్రా మంలో నిర్వహించిన గ్రామసభ రసాభా సాగా మారింది. పలువురు లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. గ్రామ సభలో పాల్గొనేందుకు వచ్చిన అతను కలెక్టర్‌ను పలువురు బాధితులు నిలదీశారు. సమాధానం చెప్పకపోవడంతో అదనపు కలెక్టర్ కారును మహిళా అడ్డుకుంది. అధికారులు ఆందోళనకారులను నచ్చదుప్పేందుకు ఎంత ప్రయత్నించినా వినకపో వడంతో పోలీసుల పహారా మధ్య గ్రామసభ జరిగింది. నియోజకవర్గంలోని మరికొన్ని మండలాల్లో గ్రామ సభల్లో రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలు అనడం లేదని, అధికార పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ప్రతిపక్షాల వారి దరఖాస్తులు కూడా తీసుకో వడం లేదని, ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్, ఎంపీడీవో తో పాటు ఇతర శాఖ లా అధికారులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో వార్డు సభను నిర్వహించారు. ప్రజల నుండి రేషన్ కార్డుల కోసం ఇతర పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను అధికా రులు స్వీకరించారు. కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ గుం డపునేని పద్మ నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యురాలు చందా నిర్మల నాగిరెడ్డి పలువురు వార్డు పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

### డిగ్రీ ఫలితాల్లో

# జాగృతి కళాశాల ప్రభంజనం

### - డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి




భువనగిరి, మేజర్‌న్యూస్ : 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడు, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో బోనగిరి పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ జాగృతి కళాశాల విద్యార్థులు 10 ఎస్.జి.పి.ఎ.లకు గాను 10 ఎస్.జి.పి.ఎ సాధించి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. అలాగే 86 మంది విద్యార్థులు 9.5 కు పైగా, 137 మంది విద్యార్థులు 9.0 పైగా ఎస్.జి.పీ.ఏలు, అదేవిధంగా అత్యధికంగా 70 శాతానికి పైగా మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలు సాధించి రికార్డు సృష్టించారు. ఇట్టి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి గోల్డ్ మెడల్స్, మెమెంటోసును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్, అధ్యాపకులు బాలేశ్వర్, ఎల్మారెడ్డి, వెంకటరమణ, వెంకటేశ్ వేణు రెడ్డి, బసవరాజు, ఉపేందర్ రెడ్డి, సాయిరాం, సుధాకిషోరీ, జ్యోతి, శ్రావణి, శిరీష, శైలేష్, రాజు, నవీన్, సోనీ తదితర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# బాలాజీనగర్‌లో డబల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద లబ్ధిదారుల ఆందోళన

### తమకు ఇచ్చిన ఇళ్లను కేటాయించాలని డిమాండ్


డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

కోదాడ, మేజర్‌న్యూస్ : గత బారాస ప్రభుత్వంలో బాలాజీనగర్‌లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద లబ్ధిదారులు బుధవారం ఆందోళన నిర్వహించారు. గతంలో డ్రా పద్ధతిలో కేటాయించిన ఇళ్లను అప్పుజెప్పాలని డిమాండ్ చేశారు. ఇల్లు శిథిలావస్థలకు చేరుకున్నాయని, తమ కేటాయించిన ఇళ్లను ఇవ్వాలని, ఎమ్మెల్యే, ఆర్డీవో ఇతర అధికారులు రావాలని, అప్పటివరకు ఆందోళన విరమించేయలేదని నినాదాలు చేశారు. తాసిల్దార్ వాజీదు ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వినకపోవడంతో పట్టణ సీఐ రాము ఆధ్వర్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి లబ్ధిదారులను శాంతింపజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న తాసిల్దార్ వాజిద్

# కొనసాగుతున్న గ్రామసభలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు, బుధవారం తుర్కపల్లి మండలం ధర్మారం, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500కు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సదుపాయంతో పాటు జనవరి 26 నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేస్తామన్నారు. రైతు బంధు పథకం కింద సంవత్సరానికి రైతుకు 12 వేలు, భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేలు, గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా రేషన్ కార్డులను ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని కుటుంబానికి రేషన్ కార్డులను, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలనలో భాగంగా గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్లీ పేర్లు నమోదు చేసుకునే అవకాశం గ్రామసభల్లో ఉందని అన్నారు. ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్, డిఆర్డిఓ నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, హౌసింగ్ డిఇ శ్రీరాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ ,యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ ,మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయకులు రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గ్రామాలలో బుధవారం







గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలలో మండల తమశీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్, గ్రామ కార్యదర్శి జగదీష్, వ్యవసాయ శాఖ ఏఈఓ సమీర్ పాషా, నడికూడ కార్యదర్శి శోభన్, హాజరైనారు. ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పథకాల గురించి గ్రామ సభలో చదివి వినిపించారు. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ ఏ లబ్ధిదారుడు ఆందోళన చందవద్దని కార్యదర్శి జగదీశ్వర్ అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అందనివారు ఈ గ్రామ సభల ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సూదిని జగదీశ్వర్ రెడ్డి, మారెడ్డి యాదగిరి రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ పోలే రామచంద్రం, భూషిపాక శ్రీను, మారపాక అంబేద్కర్, కానిస్టేబుల్ మహేష్, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

**చివ్వేంల :** మండల పరిధిలోని 10 గ్రామాల పంచాయితీలలో బుధవారం జరిగిన



గ్రామ సభలకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని మండల ప్రత్యేక అధికారి దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బృందంతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించబోయే 6 సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని జాబితాలో అనేక మందికి పేర్లు కనిపించకపోవడంతో మరోసారి ధరఖాస్తులు చేసేందుకు ప్రజలు గ్రామసభలలో దరఖాస్తు చేసుకునేందుకు పేదలు భారీగా తరలివస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రేషన్ కార్డులకు మరోసారి గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించడంతో గ్రామ సభలలో రేషన్ కార్డుల కొరకు ఇందిరమ్మ గృహాల కోసం ఇందిరమ్మ అత్మీయబరోసా లబ్ధిదారుల దరఖాస్తులు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇరుగు నాగయ్య, వ్యవసాయ అధికారి సహాస్, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ శ్రావణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ అమరారపు శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సుంకరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ పెద్ది అంజయ్య, మాజీ వార్డు మెంబర్స్ బొల్లికొండ సైదులు, ఐతరాజు రామ్మల్లు, ఉపేందర్, నాగార్జున, పుల్లయ్య, వెంకన్న, శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, కొనకంచి శ్రీనివాస్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్ :** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్



కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుబరోసా, ఇందిరమ్మ ఆత్మీయబరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈనెల 26 నుండి అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాపాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వర్థెల్లి శ్రీహరి, తన్వీర్, జ్యోతి, డిఈ సత్యారావు, వార్డు ఆఫీసర్ రహీం పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 26




నుంచి అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై మునుగోడు మండలంలోని చీకటి మామిడి, చోల్లేడు, కల్వకుంట్ల, ఇప్పర్తి, సింగారం, పులిపలుపుల, చలిమెడ గ్రామాలలో ఆయా గ్రామాలకు కేటాయించిన టీం సభ్యులు లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి లబ్ధిదారుల జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,డిప్యూటీ తహసీల్దార్ నేలపట్ల నరేష్, మండల అభివృద్ధి అధికారి టి.శాంత కుమారి,వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, మండల పంచాయతీ అధికారి కే.స్వరూప రాణి, మండల పరిషత్ సూపర్డెంట్ మేకల విజయభాస్కర్, ఏంఆర్ఐలు సట్టు నాగరాజు, ఏ.రామ చంద్రయ్య, ఉపాధి హామీ ఈ.సి జీడిమడ్ల మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాదగోని నరసింహ గౌడ్, పాలకూరి యాదగిరి, మౌనిక, వెంకటేష్, నిఖిల్, వహీద్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, అనిత, మమత, బి.లింగస్వామి, గీత,చిత్రం రమేష్, రావుల బాబు, ఏఏస్ఓ అశోక్ కుమార్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది స్పందన నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని, టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది



సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దూరం పెట్టిందని, ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక గుర్తింపు లాంటిదని, అలాంటి రేషన్ కార్డును 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు, వార్డు సభలను నిర్వహిస్తూ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తాను గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి పక్షంలో నాయకుడిగా నియోజకవర్గంలో తిరుగుతూ పేద ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకున్నానని, ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 45 లక్షల ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు వచ్చిన ఘనత అని తెలిపారు. కానీ గదా టిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని, రేషన్ కార్డు ఉండాలని, రైతులకు రైతు భరోసా ఉండాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రంలో పేదలు పేదలుగానే ఉన్నారని తెలిపారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడినారని, ఇక కాంగ్రెస్ పాలనలో అందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.

**సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని 17వ వార్డు చింతలచెర్వు ప్రాథమిక పాఠశాల వద్ద ప్రభుత్వం నూతన ఆహారభద్రత వార్డు (రేషన్ కార్డు) మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం కొరకు ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ ప్రభుత్వం బుధవారం రోజున నిర్వహించిన వార్డు సభలో రేషన్ కార్డు రేషన్‌కార్డుల కొరకు ప్రవేశపెట్టిన జాబితాలో 350 వరకు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు రెండు జాబితాలుగా ఒకటి ఇంటి స్థలం కలిగిన వారు సుమారు 207 దరఖాస్తులు, ఇంటి స్థలం లేని వారు 320 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ జాబితాలో ఇంకా చాలా మంది అర్హులైన వారి పేర్లు రాలేదని కొంతమంది అనర్హుల పేర్లు కూడా రావడం జరిగిందని తెలియజేస్తూ ప్రజలందరికి ఇది దరఖాస్తుల జాబితాగానే చూడవల్సిందిగా దీని తదనంతరం తుది అర్హుల జాబితాను మున్సిపల్, రెవెన్యూ స్బిబంది సహకారంతో విచారణ చేసిన తరువాత అర్హులైన లబ్ధిదారుల జాబితా వస్తుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన అందరికి మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని, మొత్తం దరఖాస్తుల నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. తుది జాబితాలో అనర్హులకి చోటు కల్పించవద్దని అన్నారు. వారికి వ్యతిరేకంగా అర్హులైన ప్రజలతరపున పోరాటం చేస్తామన్నారు. పేర్లు కూడా ఉన్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్, వార్డు ఆఫీసర్ ఖాదర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ వెల్పుల సుధాకర్, వార్డు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు.బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన వార్డు సభలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్నో ప్రగతి పనులు చేపట్టినట్లు తెలిపారు.గోవిందాపురం బ్రిడ్జికి రూ.2కోట్లు మంజూరు చేయించి పనులు జరుగుతుండటం పట్ల వారు మంత్రి ఉత్తమ్‌కు కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జుట్టుకొవండ రమేష్, వార్డు ఆఫీసర్ బుడిగ లక్ష్మీ,స్నేహాలత, నాగమ్మ, సోమయ్య,అంగన్‌వాడి టీచర్ శాంత,ఆర్‌పి శ్రీదేవి,ఆశా వర్కర్ సావిత్రమ్మ, పోతుల జ్ఞానయ్య,పాశం కోటమ్మ, గొట్టెముక్కల రాములు,దేవిశెట్టి వేణు, కోల నాగేశ్వరరావు,దాసరి పున్నయ్య,పాలడుగు రాజు, కందుల వెంకటేశ్వర్లు, బొప్పని రాజు, బండి భాస్కర్,గొర్రె వీరబాబు,రెంటాల కోటి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తి భవిష్యత్‌కు నాంది

## - ఆలే చిరంజీవి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే భవిష్యత్తులో ఎదురయ్యే సవాలను ఎదుర్కోవచ్చని చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలే చిరంజీవి తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో తంగడపల్లి ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 3 ని ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలే చిరంజీవి, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ పోటీలలో ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నారెరెడ్డి అభినందన్ రెడ్డి,రావుల స్వామి,ఊదరి యాదయ్య,ఊదరి శంకర్, తోకల సాయి, బొల్లమోని శ్రీకాంత్, కొయ్యడ శేఖర్, రావుల శంకర్,బొంగు మధు, ఎండి సోహెల్, జువ్వి దేవ, సతీష్,సందీప్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి

## - ఏసీపీ మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారంమండల పరిధిలోని పంతంగి గ్రామంలో రాజన్న సైన్యం ఆధ్వర్యంలో రాజీవ్ స్మారక భవన్ సహకారంతో వాలీబాల్ టోర్నమెంటును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు ఆడడం వల్ల సమయస్ఫూర్తి, ఒకరితో ఒకరు కలిసికట్టుగా ఉండటం అలవాటు అవుతుందని అన్నారు. కండరాల దృఢత్వంతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమైన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనెస్ కార్యదర్శి బోయ రామచంద్రం, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్ నాయకులు కడగంచి వెంకటేష్, దూడల అశోక్,జాజుల అంజయ్య,చింతల దేవరాజు, మాధగోని అంజయ్య, బోయ నరసింహ బీర్ల యాదయ్య జగదీష్ నిర్వాహకులు బోయ వెంకట్,అంతటి జగదీష్, కడగంచి అన్వేష్ బోయ సంపత్ తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, బోయ రాజు,ఆనంద్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందు గల శివ స్వాముల సన్నిధానంలో మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదాల సాహితీ-రమేష్ గౌడ్ దంపతులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు శివ మలిగే మల్లేష్ చింతకింది గణేష్ యాట సంతోష్ సన్నిధాన స్వాములు పాల్గొన్నారు.

# వృద్ధులకు, వితంతువులకు దుప్పట్ల అందజేత

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి తీవ్రత దృశ్య వృద్ధులకు వితంతువులకు దుప్పట్ల పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలే చిరంజీవి, కౌన్సిలర్ ఆలే నాగరాజు చేతుల మీదుగా వృద్ధులకు వితంతువులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాల నుండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బత్తుల జనార్ధన్, తూర్పునూరి లక్ష్మణ్, బత్తుల రాజశేఖర్, చికూరి సాయిరాం, ఊదరి రాజ్ కుమార్,సమాద్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ మేలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీలోని 16వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దీప, వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, కౌన్సిలర్ బాబా షరీఫ్, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, కరీం,ఖలీల్ హన్నుబాయి,శ్రీనివాస్ వెంకటయ్య బొబ్బిళ్ళ మురళి, ఏసు యాదయ్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 2వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, ప్రత్యేక అధికారి లింగయ్య, వార్డ్ ఆఫీసర్ రాఘవేంద్ర, నాయకులు దయాకర్ బాలయ్య చంద్రమ్మ శిరీష కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. బుధవారం మండలంలోని ధర్మోజి గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా పల గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపీఓ పి అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఇందుకోసం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. గురువారం మున్సిపల్ లోని 8వ వార్డు నిర్వహించిన గ్రామసభలో చౌటుప్పల్ ఏసిపి మసుదన్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా సంక్షేమ పథకాల జాబితాను గ్రామసభలలో చదవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్,వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులు,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కంచర కుంట్ల రామ్ రెడ్డి, వార్డు ఆఫీసర్ బాలకృష్ణ,గోపనబోయిన మహేష్, బద్రి బాలరాజు, పాశం శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బుధవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల సమావేశాన్ని అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.. జనవరి 25న చౌటుప్పల్ మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నందు గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఒక ఫీట్ ఎత్తుగల గాంధీజీ, 500 విగ్రహాల ఏర్పాటు, 100 చెరకల ప్రదర్శన, 500 మందితో బాల గాంధీల వేషధారణలు, గాంధీ విజ్ఞానానికి సంబంధించిన ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి విచ్చేయుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవిబి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, మండల కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య, మమత, భవాని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ జనవరి 25వ జరిగే

# రైతుల ధర్నాను జయప్రదం చేయండి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఆర్ఆర్ఆర్ ఐకవేదిక ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు భూములు కోల్పోతున్న రైతుల ధర్నాను విజయవంతం చేయండి అని త్రిబుల్ ఆర్ ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... త్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల ఐక్యవేదిక సమక్షంలో, అన్ని అఖిలపక్ష రాజకీయ నాయకుల సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జనవరి 25న రైతుల ధర్నా నిర్వహించుచున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాలో ఉమ్మడి నల్గొండ, మెదక్ జిల్లాల భూ నిర్వాసితులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూరుగు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి,దెబ్బటి రాములు గౌడ్ జాల వెంకటేష్ యాదవ్,జాల శ్రీశైలం,ప్రకాష్ రెడ్డి మల్లేష్ దశరథ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిని కలిసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని గాంధీభవన్లో గురువారం యువజన కాంగ్రెస్ మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది సూచిస్తూ కాంగ్రెస్ బలోపేతాని కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకుపోయే బాధ్యత యువజన కార్యకర్తలని సూచించారు.

చౌటుప్పల్ పురపాలికలోని 14వ వార్డులో ప్రజాపాలన గ్రామసభ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను వినిపించారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి,వార్డు ఇన్చార్జ్ రవీందర్, వార్డ్ ఆఫీసర్ ధనమ్మ, సభ్యులుశేఖర్ గణేష్ అర్చన పాల్గొన్నారు.

# తన తండ్రి విగ్రహం పెట్టేందుకు అనుమతికై కమిషనర్‌కు వినతి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని డివైడర్ లో తన తండ్రి విగ్రహాన్ని పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కేంద్రానికి చెందిన బొడిగె శ్రీహరి వినూత్నంగా బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రానికి సంబంధం లేని వ్యక్తుల విగ్రహాలను డివైడర్ లో పెడుతున్నారని, ఎవరి ప్రయోజనం కోసమో దాతల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. శ్మశాన వాటిక లో స్మారకంగా నిర్మించుకున్న వందల మంది గోరీలను మున్సిపల్ పాలకవర్గం కూల్చారని, అందులో తన తండ్రి స్మారకార్థంగా నిర్మించుకున్న గోరిని కూడా కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరుకు సంబంధం లేని బయటి వ్యక్తుల విగ్రహాలకు అనుమతి ఇస్తున్నారని, ప్రస్తుతం డివైడర్ లో ఓ వ్యక్తి విగ్రహం పెట్టేందుకు దాతల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపించారు. స్మశానంలో కూల్చిన వారందరికీ అనుమతులు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. తన స్వంత ఖర్చులతోనే తన తండ్రి విగ్రహం ఏర్పాటు చేసుకుంటానని, త్వరగా అనుమతి ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు.

# జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు

మోత్కూర్, మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందకుండా తక్షణమే వార్డు సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలో గల 3 ,4, 6,10 వ వార్డు లలో వార్డు సభలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబంధించిన అర్జిదారుల జాబితాను చదివి వినిపించడం జరిగినది. జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులు తక్షణమే వార్డు సభలో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో తీసుకోవడం జరిగినది. నేడు ఉదయం 9 గంటల నుండి 2వ వార్డు హైస్కూల్ వెనక గల కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ నగర్,7వ వార్డు డ్రైవర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద, 11వ వార్డు అన్నెపువాడ వద్ద గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్లు లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, వనం స్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, క్లస్టర్ ఆఫీసర్లు ప్రభాకర్, కిరణ్, శ్రవణ్ , వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, మహేష్, రమేష్, నర్సింహా, ఏఈఓ లు గోపీనాథ్, అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒరేటర్ విద్యార్థి పోటీలను ప్రారంభం చేసిన ఎంవిఐ లావణ్య

## నల్లగొండ జోనల్ స్థాయి మాస్టర్ ఓరేటర్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నారాయణ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో నల్లగొండ జోనల్ స్థాయి మాస్టర్ ఓరేటర్ ప్రోగ్రామును స్థానిక నల్లగొండ పట్టణంలో నేడు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ ట్రాన్స్పోర్ట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లావణ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు. ఇక్కడికి విచ్చేసిన జోనల్ స్థాయి పాఠశాల విద్యార్థిని విద్యార్థులను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాలలో కూడా ముందుంటారని వారు ఈ సందర్భంగా అన్నారు. అలాగే పాఠశాలల నారాయణ పాఠశాలల డీజీఎం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ చక్కని వేషాధారణతో వారు పలికే ప్రతి పలుకు చాలా అద్భుతంగా ఉందని. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే కాకుండా వారిలో ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో చక్కగా ఉపయోగపడతాయని నేటి బాలలే రేపటి పౌరులని వీరే సమసమాజ నిర్మాతలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థులను అభినందించారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట ఏజీఎం రమేష్ రెడ్డి నల్లగొండ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైదులు, పుష్పలత, దివ్య, నరేష్, హరిత, కోహిత, సంజీవ్ కోఆర్డినేటర్స్ రవిశంకర్, ప్రమీల, సింధు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ జోజి రెడ్డి నారాయణ స్కూల్స్ వైస్ ప్రిన్సిపల్స్, అకాడమిక్ డీన్‌లు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హత లేని వారికి ప్రభుత్వం పథకాలు అందించటం దారుణం

## ధర్మ సమాజ్ పార్టీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా డిఎస్ఓ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గుర్రంపోడు మండలంలో జరిగినటువంటి పలు గ్రామ సభలో ఆత్మీయ భరోసా చాలా మందికి దాదాపు 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్నవారికి ప్రభుత్వం ఇచ్చే పథకాలు వర్తిస్తున్నాయి. అని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపడ్డారు, మరి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుపేదలైనటువంటి పేద వర్గాలైనటువంటి 100 రోజుల ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్నటువంటి, పని పుస్తకం ఉన్న ప్రతి కుటుంబానికి కూడా ఈ భరోసా అందాలని దానికి గత 2023-2024 సంవత్సరం 20 రోజుల పని చేసి ఉండాలని నిబంధనను తొలగించాలని, ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని మిగతా పథకాలు కూడా అర్హులకు అందించాలని పైరవీలతో పని చేయవద్దని అధికారులకు సూచించడం జరిగింది ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడారు. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# హమాలీ కార్మికులు పెంచిన రెట్ల జి.ఓ. దేవేందర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లై హమాలి కార్మికుల ఎగుమతి దిగుమతి హమాలి పెంచాలని రేట్లు పెంచాలని జనవరి 1 నుంచి 7 తారీఖు వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసి చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలి రేట్లు పెంచుతూ జీవో విడుదల చేసిందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండలో సివిల్ సప్లై హమాలి కార్మికులు పెరిగిన రేట్ల జీవో విడుదలైన సందర్భంగా స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేసుకోవడం. జరిగింది సమస్యల పరిష్కారం కోసం పోరాటలే ఏకైకమార్గమని ఆయన పేర్కొన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న హమాలి ఏరియర్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం సివిల్ సప్లై డిఎం కార్యాలయంలో డిఎంకి ఆఫీస్ సిబ్బందికి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకన్న, డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లేనిన్, బుచ్చయ్య, గిరి, జానీ, రాంబాబు, శివ, రామస్వామి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల భూపాల్ రెడ్డి నీ భాష మార్చుకో

## బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైనా బడిత పూజ తప్పదని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు హెచ్చరించారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, తిప్పర్తి మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని, లేనిపక్షంలో ఇంటికొచ్చి కొడతామని హెచ్చరించారు. నల్లగొండ మున్సిపాలిటీలో కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన నిరసన, దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయాల్సి ఉండగా, గుండాలు,రౌడీలు, గంజాయి బ్యాచ్ తో మున్సిపాలిటీలో కమీషనర్ ఛాంబర్‌కు వెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇంకా పదవిలో ఉన్నాననే భ్రమలో ఉన్నారని, భవిష్యత్తులో ఆయన కౌన్సిలర్‌గా కూడా గెలవడం ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశాడని అన్నారు. జాతీయ రహదారి ఆరు లైన్లుగా మంజూరు చేయించిన ఘనత కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గురించి ఎన్నడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయించాడని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని విస్మరించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు అధికారం కోల్పోయిన తర్వాత కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాతో పాటు నల్గొండ నియోజకవర్గ ధ్యేయంగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. అభివృద్ధికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ అని స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపాలిటీలోని 16 వార్డులలో అండర్ గ్రౌండ్ పనులు జరుగుతున్నాయని, నియోజకవర్గంలో 8 సబ్ స్టేషన్లు మంజూరు చేయించి పనులు చేపట్టాడని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కంచర్ల భూపాల్ రెడ్డి తన పార్టీకి చెందిన వారితో పాటు అధికారులను నోటికొచ్చినట్టుగా దూషించాడని ధ్వజమెత్తారు. నల్గొండ అభివృద్ధిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తూ, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని వారు తీవ్రంగా హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు చిత్తుగా ఓడించిన వారికింకా బుద్ధి రాలేదని ఎద్దేవ చేశారు. మరోసారి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో బడితపూజ తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం కంచర్ల భూపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆ పార్టీ నాయకుల మెప్పు పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. అభివృద్ధి దేంగా పనిచేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనిచిత వ్యాఖ్యలు చేస్తే ఇక చూస్తూ ఊరుకోమని, తమదైన శైలిలో గుణపాఠం చెప్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు, కౌన్సిలర్ బషీరుద్దీన్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు మారవుని నవీన్ గౌడ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, గణేష్ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి,గోవర్ధన చారి, వజ్జ రమేష్ యాదవ్, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, దాసరి ప్రీతి ప్రశాంత్, నాంపల్లి భాగ్య, కిన్నెర అంజి, జానీ యాదవ్, కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న బిఆర్ఎస్ రైతు మహాధర్నా

## కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 28వ తేదీ నల్గొండ గడియారం సెంటర్లో రైతు మహా ధర్నాకు హైకోర్టు అనుమతి. దివ్యాంగుడైనా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిపై దాడిఘటనను.. మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో... మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్‌తో పాటు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, రాజీవ్ సాగర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లు పాల్గొని ప్రసంగించారు. కంచర్ల మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని తాముగౌరవ కోర్టు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని.. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని కోరారు. నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ కేటీఆర్‌ను చూసి భయపడి రైతు ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని.. ఇప్పుడు కోర్టు అనుమతితో రెట్టించిన ఉత్సాహంతో.. సభను విజయవంతం చేస్తామని.. తెలిపారు. పల్లె రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు వాగ్దానాలకు ప్రజలు మోసపోయి నేడు అడుగడుగునా వారిని ప్రజలు ఎండ కడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తను చేసిన వాగ్దానం నిలబెట్టుకునే విధంగా ప్రజలకు మేలు చేయాలని కోరారు. దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు తమ పేర్లు పెట్టుకుని కాంగ్రెస్ మంత్రులు ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారని వారు చేసిన పని ఒక్కటంటే ఒక్కటి లేదని ఘాటుగా విమర్శించారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో.. నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, బొజ్జ వెంకన్న.. మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్.. నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి అయితగోని యాదయ్య, సిరిగిరి వెంకటరెడ్డి, బడుపుల శంకర్ మాజీ ఎంపీటీసీలు, పొగాకు గట్టయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి ఉట్కూరు సందీప్ రెడ్డి, మెందు మణిపాల్ రెడ్డి, మాజీ సర్పంచు కడారి కృష్ణయ్య. పేర్ల అశోక్, శ్యాంసుందర్, వీరమల్ల భాస్కర్ షరీఫ్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున, జిల్లా రవి, తదితరులు పాల్గొన్నారు.

# గోరీలు కూల్చి స్మశాన వాటికను ఆక్రమించుకున్న నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదు

## - అన్నం పట్ల కృష్ణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : 100 సంవత్సరాలకుపైగా తమ కుటుంబాలకు సంబంధించినవారు చనిపోతే వారిని బొందపెట్టి, గోరీలను నిర్మాణం చేసుకున్న వాటిని పక్కనే ఉన్న భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని కంఠం దయాకర్, కంఠం దినేష్ అక్రమంగా రాత్రికి రాత్రి జేసిబిలతో ఆ గోరిలను కూల్చి, బొందలను తవ్వి బాయి కుంటలో పోయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ నిందితులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పోలీస్ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో అక్రమంగా కూల్చిన గోరీలను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, బాధిత కుటుంబాలతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, కృష్ణ లు మాట్లాడుతూ తు క్కపురం గ్రామంలోని సర్వే నెం.113లో 1- 20 గుంటల భూమిలో గ్రామం ఏర్పడ్డ నుండి సుమారుగా 150 సంవత్సరాలకుపైగా గ్రామంలో ఎవరు చనిపోయిన ప్రధానంగా దళితులు చనిపోతే ఆ భూమిలో బొందలు పెట్టడం, కాల్చడం చేసిన తర్వాత ఆర్థిక స్తోమతను బట్టి గోరీలు కూడా నిర్మాణం చేసుకున్నారని అన్నారు. ఆ స్మశాన వాటిక పక్కనే భూమి కలిగిన కంఠం దయాకర్, కంఠం దినేష్ ఆ భూమిని ఆక్రమించుకోవడానికి కుట్రపూరితంగా రాత్రికి రాత్రి అయిదారు జెసిబిలతో మొత్తం గోరీలను, బొందలను తవ్వి అతి దారుణంగా వాటన్నింటినీ బాయి బొందలో పోసి పూడ్చడం దారుణమన్నారు. అనేకమంది తమ తల్లిదండ్రులు, తాత, ముత్తాతల ఆనవాలను గొరిల్లా రూపంలో చూసుకుంటుంటే ఆ గోరిలను తవ్వి వారి యొక్క అస్థికలను కూడా తీసేయడం హేయమైన చర్యని వారు విమర్శించారు. జనవరి 5న నిందితులు గోరీలను తవ్వితే ఆరవ తేదీన జిల్లా కలెక్టర్, స్థానిక భువనగిరి పిఎస్ లో కంప్లైంట్ చేసిన నేటికీ నిందితులపై కేసులు నమోదు చేసి ఎందుకు అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు. ఎక్కువ శాతం దళితుల గోరీలనే ధ్వంసం చేశారని మరి అలాంటి పరిస్థితులలో వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఎందుకు నమోదు చేయలేదని స్థానిక రూరల్ పోలీసులను ప్రశ్నించారు. ఆ గ్రామంలో ప్రజలంతా గత 17 రోజులుగా ఆందోళన చెందుతుంటే కూతవేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్, స్థానిక తహశీల్దార్ ఎందుకు స్పందించడం లేదని ఎవరి పక్షాన అధికారులు, పోలీసు యంత్రాంగము ఉన్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వము, పోలీసు యంత్రాంగం స్పందించి నిందితుల పైన కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని, చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసి ఆ స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, ఈనెల 30 లోపు నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే ఫిబ్రవరి మూడో తేదీన పోలీస్ స్టేషన్ ముందు వందలాది మందితో ధర్నా నిర్వహిస్తామని నర్సింహ, కృష్ణ హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం, గ్రామం మాజీ ఎంపిటిసి నల్లమాసు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముంత సతీష్, గ్రామ ప్రజలు బాధితులు రత్నపురం పురుషోత్తం, ఏడుమేకుల మహేష్, ఎదునూరి చంద్రపాల్, రాచకొండ పాండు, కుమార్, చంద్రయ్య, లింగస్వామి, రాసాల శేఖర్, జనగాం అశోక్, స్వామి, సత్తయ్య, శంకరయ్య, శ్రీను, భువనగిరి నగేష్, ఎలకొండ సుధాకర్, రాసాల శరత్, రత్నపురం బిక్షపతి, పాండరి, పిట్టల జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

## జిల్లా కలెక్టర్ హనుమంత్‌రావు



బీబీనగర్,మేజర్,న్యూస్‌ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అర్హులైన వారందరికి అందుతాయని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్‌రావు అన్నారు.బుధవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని గ్రామ ప్రజల దరఖాస్తులను పరిశీలించి,ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరిఅందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి పథకాలు అందుతాయని ప్రజలెవ్వరు ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు.ఈ జాబితాలో తమ పేర్లు నమోదు కాకపోయిన మరోసారి అప్లై చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,బండారు ఆగమయ్య గౌడ్,బండారు కిషోర్ గౌడ్, చంద్రయ్య, క్రిష్ణ, సంతోష్ గౌడ్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు.స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాల లోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పెరుగు తో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతోపాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు, డీఈఓ డి. భాస్కర్ శర్మ, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు.

# గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యం

మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లాల్ తండా గ్రామంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన నిధుల నుండి 2 లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో 12వ వార్డు గణేష్ నగర్ లో అమృత్ పథకం క్రింద నూతనంగా నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంక్ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, స్థానిక వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట 5వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యదగిరిగుట్ట పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, డిఆర్డిఓ, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్, ఐదవ వార్డు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం మోకాళ్ల పై కూర్చొని రైతుల నిరసన



రాజపేట, మేజర్‌న్యూస్ : మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపాలని, రైతులు జేఏసీగా ఏర్పడి గత ఐదు రోజులుగా వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మోకాళ్లపై కూర్చొని గొలుసు కట్టు చెరువులు నీటితో నింపాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, చలమలపల్లి లక్ష్మణ్, నాగపురి పుల్లయ్య, ఎండి సలావుద్దీన్ రైతులు బాల్ నరసయ్య, లక్ష్మీనర్సు, సీతారాములు, వేణుగోపాల్, శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో

# క్రీడా సామాగ్రీ పంపిణీ

చండూర్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల యొక్క శారీరక మానసిక దృడత్వం కొరకు క్రీడా సామాగ్రిని పిఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల బహూకరించారు. ఈ సందర్భంగా పిఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల వారి చేత యువత సాధికారత అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ సంగు జానయ్య, కార్యదర్శి లయన్ లతీఫ్ పాషా, కోశాధికారి లయన్ వెంకట్ రెడ్డి, లయన్ లవ కుమార్, లయన్ నెల్లూరి శ్రీనివాస్, లయన్ పాపిరెడ్డి, లయన్ ప్రదీప్ కుమార్, లయన్ పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరి శ్రీ స్వామివారికి

# అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శన మిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.

# నేడు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కెట్ కార్యాలయ ఆవరణంలో నేడు జరగనుంది. ఈ ప్రమాణ స్వీకారానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డిలు, హాజరుకానున్నట్లు మార్కెట్ కమిటీ అధికారులు బుధవారం తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నడిగూడెం మండలం కాంగ్రెస్ నాయకులు వేపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్గా కోదాడ పట్టణం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె.బషీర్ తోపాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సీనియర్ నాయకులు పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న ఎస్కే బషీర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులు పరిశీలించారు.



# లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీస్

కనగల్,మేజర్‌న్యూస్‌: ఎమ్మార్పీస్ ఆద్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు,వేయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనగల్ మండల ఎమ్మార్పీస్ నాయకులు కోరారు.మండల కేంద్రంలో బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో విజయోత్సవ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు,వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఏపూరి సోమన్న కళాబృందంచే ఆట పాటలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జాతీయ నాయకులు కందుల మోహన్ మాదిగ, కందుల మారయ్య, దుబ్బ సత్యనారయణ,పెరిక అంజయ్య, వెంకన్న, బీరేల్లి నాగరాజు, దుబ్బ దేవేందర్, ఎర్రోల శ్రీనూ, ఆదిమళ్ళశ్రీనూ, మేకల నర్సింహ్మా, శ్రీనూ, ఆదిమాళ్ళదేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# పదవ తరగతి విద్యార్ధులకు అల్పాహారం, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

## విద్యాదానం అన్నింటికన్నా మిన్న

## డీఈవో సత్యనారాయణ

సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో గోప్పదని యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా విద్యాధికారి కే. సత్యనారయణ అన్నారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో కార్యాక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు హైదరాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి సహకారంతో రూ.1.50 లక్షల విలువైన 50 రోజులకు సరిపడు అల్పాహారం, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను విద్యార్థులకు డీఈవో సత్యనారాయణ చేతుల మీదిగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ .అన్నింటికీ మూలం చదివేనని, పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాకి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త సుక్క సుదర్శన్, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉషారాణి, హనుమంతు, కే.ఉదయ, నర్ర నర్సింహ్మారెడ్డి, దీపా జోషి పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : అర్హులైన వారంద రికీ సంక్షేమ పథకాలు అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో కలెక్టర్ హనుమంత్‌రావుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో విఫలం అయిందన్నారు.ప్రజాపాలన కాదని ముమ్మాటికి ప్రజావ్యతిరేక పాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో మిత్రులందరికీ,పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటూ ప్రజలను ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు.రుణమాఫీ రైతు భరోసా పంట బోనస్ ఇంద్రమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీగా కోతలు తీస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని నిబంధనల పేరుతో ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్దిదారులను తగ్గించే ప్రయత్నం,కుట్ర చేస్తుందని అన్నారు.ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గుంటిమిది అశోక్,బుయ్య కిషోర్ గౌడ్,సుర్వి బస్వరాజ్ గౌడ్, అశోక్, బండారు రాఘవేందర్ గౌడ్,శివగోని రంగయ్య,జక్కి నర్సింహ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా జెఏసీ చైర్మన్ మేడే మారయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటీష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్‌ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్‌లను జూనియర్ లైన్‌మెన్‌లుగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ నకులుడు, అక్కినపల్లి శ్రీశైలం, యం యాకయ్య, తిరపయ్య, రవీంద్రచారి, సంకేపల్లి దయాకర్ రెడ్డి, నిమ్మనగోటి నాగమణి, దీప్తి, లక్ష్మమ్మ, శివలీల, సఫియా, ఈశ్వరమ్మ, శ్రీవిద్య పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మహర్షి విద్యుర్థుల ప్రతిభ

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్‌లో బీఎస్సీ (ఎంపిసిఎస్) విద్యార్థిని ఇస్లావత్ యాకమ్మ 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు చెప్పారు. డిగ్రీ 3వ సెమిస్టర్‌లో బీఎస్సీ (బీజెడ్‌సి) విద్యార్థిని షేక్ అఫ్షా 9.20 జీపీఏ సాధించినట్లు తెలిపారు. డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్‌లో బీఎస్సీ (ఎంపీసీఎస్) విద్యార్థి పులుగుజ్జ ఐశ్వర్య 9.20, కీసర వర్షిత, అక్కినపల్లి శ్రీవాణి 9.04 జీపీఏ, బీఎస్సీ (బీజెడ్‌సీ) విద్యార్థి శివరాత్రి రాజేశ్వరి 9.04 జీపీఏ సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలతోపాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. తాము కళాశాలను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేలా పట్టుదలతో చదవాలన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

## ఆర్డీఓ వేణుమాధవరావు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డులు, రైతుబరోసా, ఇందిరమ్మ అత్మీయబరోసా వంటి పథకాల్లో లబ్ధిపొందేందుకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ వేణుమాధవరావు కోరారు. మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయితీలు ఉండగా 8 గ్రామ పంచాయితీలలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లాలూనాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఏఓ అనిల్‌కుమార్, ఏటిఎం అజయ్, ఎంపిఓ సంజీవయ్య, ఏపిఓ రవి, ఆర్ఐలు రంజిత్ రెడ్డి, హన్నీ, పంచాయితీ కార్యదర్శులు, ఏఈఓలు, ప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాధితురాలికి నిత్యావసర సరుకులు అందచేత

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఇటీవల సిలిండర్ పేలి మెండే అండాలు ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ప్రెడింగ్ హ్యాపీనెస్ షిప్రా మేడం సహకారంతో బుధవారం బాధితురాలికి రూ.8 వేల విలువ గల స్టవ్,బియ్యం,నిత్యావసర సరుకులు ప్రొబేషనరీ ఎస్ ఐ ఎం డి సోహెల్ చేతుల మీదుగా అందచేశారు. బాదితురాలికి దాతల సహకారంతో నివాసం కోసం రేకుల షెడ్డు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి, వారి తల్లిదండ్రులు ఏటేరుగు వెంకట్ నారాయణరెడ్డి, మంగమ్మ,టీమ్ సభ్యులు మోతె రాదాకిషన్ రెడ్డి, మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు దబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న,అవిశెట్టి యాదగిరి లు పాల్గొన్నారు.

# మెనూ చార్జీలు పెంచాలని 27న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

భువనగిరి, మేజర్‌న్యూస్ : మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడి గుడ్లు, మధ్యాహ్న భోజన పథకంకు మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 27.1.2025 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చెయాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం మెనూ చార్జీలు పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏ.డి ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కోడుగుడ్డు ధర మార్కెట్లో రూ.8/- ఉండగా ప్రభుత్వం రూ.5/- మాత్రమే చెల్లించడంతో కార్మికులుపై రూ.3/- అదనపు భారం పడుతుందని కావున ప్రభుత్వమే కోడి గుడ్లను సరఫరా చేయాలని, మరియు మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ. 10 వేలు వెంటనే ఇచ్చి తమ హామీని నిలబెట్టుకోవాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై ఈ నెల 27వ తేదీన ఒక్క రోజు వంటలు బంద్ చేసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు నిర్మల, పారిజాత, పుష్ప, గంగమ్మ, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా బీమా

## పార్టీలో సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

మోతె, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ భరోసా ఇచ్చారు. బుధవారం మండలం పరిధిలోని నేరెడువాయి గ్రామానికి చెందిన కొచ్చర్ల శ్రీను కొచ్చర్ల బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. శీను ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ భార్య కొచ్చర్ల రమణ కు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేరేడువాయి గ్రామంలో వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి, మండల నాయకులు నూకల శ్రీనివాస్ రెడ్డి, మిక్కిలినేని సతీష్, కండక్టర్ వెంకన్న, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు షాష, నాయకులు కుక్క బిక్షం, నరేష్ నాయక్, హనుమాన్ చారి, నరేష్, సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.